**సంఘ లక్ష్యాలు:**

1. కుల నిర్మూలన, 2. మతం లేని జీవితం, 3. మహిళా సాధికారత, 4. మానవ హక్కులు, 5. మానవీయ విలువలు, సంస్కృతి, 6. శాస్త్రీయ దృక్పథం, 7. ప్రకృతి సమతుల్యత, 8. లౌకిక ప్రజాస్వామ్య రాజనీతి పెంపుదల, 9. సహకార ఆర్థిక విధానం

**సంఘ కార్యాచరణ:**

మానవ వికాస వేదిక అనేక సామాజిక రుగ్మతల నిర్మూలనకై ప్రజల్లో చైతన్యం తేవడానికి అనేక కార్యక్రమాలను చేపట్టింది. బాణామతి, చేతబడులు, జ్యోతిష్యం, వాస్తు వంటి మూఢనమ్మకాలపై అనేక సభలు, సమావేశాలను వివిధ జిల్లాల్లో నిర్వహించడమైనది.

అనేక కులాంతర, మతాంతర వివాహాలను 'నవతరం పెళ్ళి వేదిక' ద్వారా జరపడమైంది. విద్యార్థుల్లో శాస్త్రీయత పట్ల అవగాహన కలిగించడానికి పాఠశాలల్లో, కాలేజీల్లో ప్రతి సం॥ము సైన్సు డే, ఇతర సందర్భాల్లో అవగాహన సదస్సులను నిర్వహించడమైంది. మహిళా సాధికారత, మానవ హక్కుల ఆవశ్యకత మున్నగు అంశాలపై శిక్షణా తరగతులను నిర్వహించడమైంది. సంఘం తరపున హేతువాద భావజాల వ్యాప్తికై "స్వేచ్ఛాలోచన" మాసపత్రికను నిర్వహిస్తున్నది.

సంఘం మానవవాదాన్ని ప్రజల్లో తీసుకపోవడమేగాక మరోవైపు 'చేయూత' పేరున మానవతా కార్యక్రమాలను చేపట్టటం జరుగుతుంది. కొంతమంది పేద విద్యార్థులకు ఫీజులు కట్టడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయమందివ్వడం, కరోన వలన ప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ కాలంలో పనులు లేక, స్వంత రాష్ట్రాలకు వెళ్ళలేక ఆకలికి విలవిలాడుతున్న వలస కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేయడం, బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ విధంగా మానవవాదం, మానవతావాదంతో ముందుకు వెళుతున్న మానవ వికాస వేదిక తెలంగాణ రాష్ట్ర శాఖ 4వ ద్వైవార్షిక మహాసభలను హనుమకొండలో జరుప నిర్ణయించింది. సమాజం పట్ల బాధ్యత కలిగి అభ్యుదయ భావాలు, భావ విప్లవాన్ని కోరుకునే మేధావులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు కళాకారులు, మున్నగువారు ప్రతి ఒక్కరు ఈ సభలకు హాజరై దిగ్విజయం చేయగలరనిఆహ్వానించడమైనది.

– **మానవ వికాస వేదిక,** తెలంగాణ రాష్ట్ర శాఖ

**వివరములకు:**

**పెండిప్రోలు అనంతరామయ్య,** అధ్యక్షుడు సెల్: 9849678714

**గొంటాల బుచ్చయ్య,** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సెల్: 9676614654